విశాలాంధ్ర అనకాపల్లి

పేజి నెం. 6

మంగళవారం, 18, నవంబర్ 2025

దేవిపురంలో ప్రత్యేక పూజలు...

విశాలాంధ్ర-సబ్బవరం: జిల్లాలోని ప్రముఖ పుణ్య క్షేత్రం మండలంలోని దేవీపురం లో విశ్వావసు నామ సంవత్సర 4 వ కార్తీక సోమవారం పురస్కరించుకుని, శివాలయం లోను, దక్ష వాటిలోనూ మహా శివునికి పంచామృతాభిషేకాలు స్వహస్తాలతో నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చరణల లో రుద్రం, నమక, చమక పారాయణాలు రుద్రాధ్యాయాలతో ప్రాంగణం మారు మ్రోగింది.ప్రాంగణ ఆగ్నేయ దిక్కులోనున్న హెూమ శాలలో గురు పరంపరలో తర్ఫీదు పొందిన శ్రీమతి జి. శాంత కుమారి శ్రీ గణపతి సహిత రుద్ర హోమం నిర్వహించారు. గురుమాత అన్నపూర్ణమ్మ భక్తులు అందరికి అన్న సంతర్పణ కు ఏర్పాట్లు చేశారు.ఈ నాటి క్రతువుల్లో పలు దేశాలనుండి డా.కవితా చిన్నయ్యన్ ఆధ్వర్యంలో 22 మంది విదేశీ సాధకులు పంచ భూత లింగేశ్వరునికి మహాన్యాస పూర్వక ఏకా దశ రుద్రాభిషేకం లోపాల్గొన్నారు..వాంఛా కల్ప గణపతి హెూమం, రాజ శ్యామలా హెూమం లో పాల్గొన్నారు.వాల%శీ%టీర్లు , కందర్ప ప్రభాకర్ ఏర్పాట్లన్నీ పర్యవేక్షించారు.

అర్జీదారులకు సరైన పరిష్కారం చూపాలి

- సమర్పించిన అర్జీల సమాచారానికి 1100 కాల్ చేసి తెలుసుకోవాలి

- పిజిఆర్.ఎస్.కు 268 అర్జీలు - కలెక్టర్ విజయ క్రిష్ణన్

విశాలాంధ్ర-అనకాపల్లి కలెక్టరేట్: తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో పి జి ఆర్ ఎస్ కు వచ్చే అర్జీదారుల సమస్యలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని అర్జీలను పరిష్కరించాలని అన్ని శాఖల జిల్లా అధికారులను కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం జాహ్నవి, డి అర్వో వై. సత్యన్నారాయణ రావు లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి సత్వరమె చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదు అధికారులకు సూచించారు. అనంతరం పరిస్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్దిత సమయంలో పరిష్కరించాలని ఆమె తెలిపారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని అర్జీల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. పి జి ఆర్ ఎస్ అర్జీలు జిల్లా అధికారి లాగిన్ లో ఉంటే జిల్లా అధికారి మండల అధికారి లాగిన్ లో ఉంటే మండల అధికారి నేరుగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లి, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నిర్దిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, సమర్పించిన అర్జీల సమాచారం కోసం అర్జీదారులు తమ అర్జీల సమాచారం కోసం 1 1 0 0 కాల్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ అర్జీదారులకు సూచించారు. ఈ రోజు కలెక్టరేట్ లో నిర్వహించిన పి.జి.అర్.ఎస్ లో 268 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఓ జి.రామారావు, డ్వామా, డిఆర్డిఎ, మెప్మా, గృహనిర్మాణం పథక సంచాలకులు పూర్ణిమ దేవి, శచి దేవి, కె సరోజినీ, శ్రీనివాస్, డి ఈ ఓ జి.అప్పారావు నాయుడు, జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి హైమవతి, జిల్లా ఎక్సయిజ్, రవాణా శాఖ అధికారులు వి సుదీర్, జి మనోహర్, జిల్లా సర్వే భూ రికార్డుల సహాయ సంచాలకులు గోపాల్ రాజా తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానం చేయండి...ఆదర్శంగా నిలవండి...

కలెక్టర్ విజయ్ కృష్ణన్

విశాలాంధ్ర-అనకాపల్లి: జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమ వారం నేత్రదాన ప్రాముఖ్యతపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా అందత్వనివారణ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. సదస్సులో జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్, జాయింట్ కలెక్టర్ జాహ్నవి లతోపాటు జిల్లా అధికారులు పాల్గొన్నారు. నేత్రదానము, తన ప్రాముఖ్యతను అధికారులు వివరించారు. అనంతరము కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తో పాటు 50 మంది జిల్లా అధికారులు నేత్రదాన అంగీకార ధ్రువీకరణ పత్రాలను జిల్లా అందత్వ నివారణ శాఖ అధికారికి అందజేశారు. మనిషి మరణించిన తరువాత వారి నేత్రాలను దానం చెయ్యాలనుకునే బంధువులు Marhin Eye Bants, L.V Prasad Eye Hospital, visakhapatnam, 88. ఫోన్:9440 821919/ 9246624000. ఇమెయిల్: moshineyebark @lepei.ong% సమాచారం ఇస్తే హై బ్యాంక్ వారు మనిషి మరణించిన 6 గంటల లోపు నేత్రములను తీసుకుంటారని తెలిపారు. 'నేత్ర ధాన అంగీకర పత్రములు అందించిన వారి వివరములు, Mothin Eye Bank Now Register చేసి వారికి నమెను చేయబద్దాయని అధికారులు తెలిపారు.

కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా

మైత్రి లైబ్రరీ ఏర్పాటు

పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపిన ఎస్సై

విశాలాంధ్ర-నాతవరం: అనకాపల్లి జిల్లా పోలీస్ అధికారులు ఏర్పాటు చేసిన మైత్రి పోలీసింగ్ లో భాగంగా నాతవరం మండలం పెద్ద గొలు గొండపేట గ్రామంలో మైత్రి లైబ్రరీని నాతవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ వై. తారకేశ్వరరావు ఏర్పాటు చేయడం జరిగింది. సోమవారం ఈ లైబ్రరీని నర్సీపట్నం మున్సిపాలిటీ కౌన్సిలర్, శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తనయుడు చింతకాయల రాజేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారు గ్రామస్థాయిలోనే ఈ లైబ్రరీని వినియోగించుకొని ఉన్నత స్థాయిలోకి వెళ్లాలని అన్నారు. నాతవరం ఎస్సై వై తారకేశ్వరరావు మాట్లాడుతూ యువత చెడు మార్గాలకు, మాదకద్రవ్యాలకు బానిస కాకుండా వారిలో ఉన్న ప్రతిభ ఆధారంగా, స్పోర్ట్స్ మరియు పోటీ పరీక్షలకు ఏ విధంగా సిద్ధపడాలి, అనే దానిపై పునరాలోచించి అందుబాటులోకి లైబ్రరీని, అలాగే క్రీడా పరికరాలను అందుబాటులో ఉంచడం జరిగిందని, దీన్ని మండలంలో పోటీ పరీక్షలకు సిద్ధపడుతున్న వారు వినియోగించుకొని మంచి స్థాయిలో ఉద్యోగాలు సంపాదించాలని అన్నారు. దానికి సహాయ సహకారాలు పూర్తి స్థాయిలో పోలీసులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ సూర్యచంద్ర, తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, మండల స్థాయి అధికారులు ఎంపీడీవో, ఎంఈఓ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

చోడవరంలో అభ్యుదయ సైకిల్ యాత్రను ప్రారంభించిన ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్ రాజు

విశాలాంధ్ర-చోడవరం: ప్రభుత్వం, పోలీస్ యంత్రాంగం గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు నిరోధం కొరకు చేపట్టిన అభ్యుదయ సైకిల్ యాత్రను చోడవరం ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు, అనకాపల్లి డిఎస్పి కే శ్రావణి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రావణి మాట్లాడుతూ డీజీపీ, ఎస్పీ, ఆదేశాల మేరకు ఉత్తరాంధ్రలో గంజాయి, మత్తు పదార్థాల నిరోధించి, యువతను మేల్కొల్పేందుకు ఉత్తరాంధ్రలోని ఆరు జిల్లాలను కలుపుతూ పోలీస్ యంత్రాంగం అభ్యుదయ సైకిల్ యాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. ఉత్తరాంధ్రలోని అనకాపల్లి విశాఖపట్నం శ్రీకాకుళం విజయనగరం అల్లూరి జిల్లాలను కలుపుతూ నర్సీపట్నం నుండి ప్రారంభమైన సైకిల్ యాత్ర రావికమతం మీదుగా చోడవరం చేరుకొని అనకాపల్లి వెళుతుందని తెలియజేశారు. ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ మత్తు పదార్థాలతో జీవితాలు చిత్తవుతాయని అన్నారు. గంజాయి డ్రగ్స్ నిరోధం కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యల పై అవగాహన కల్పించారు. అభ్యుదయ సైకిల్ యాత్ర విజయవంతం కావడానికి, మాదకద్రవ్య రహిత సమాజం నిర్మాణానికి సహకారం అందించాలని, యువతను ప్రజలను కోరారు. పట్టణ వీధుల్లో సైకిల్ తొక్కుతూ ఎమ్మెల్యే రాజు డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలంటూ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ సర్కిల్ సిఐ అప్పలరాజు ఎంపీడీవో ఆంజనేయులు ఎస్సైలు నాగ కార్తీక్ జోగారావు పోలీస్ సిబ్బంది యువత పాల్గొన్నారు.

మత్స్యకారుల సమస్యల పైన కేంద్ర బృందం పర్యటన

విశాలాంధ్ర -పాయకరావుపేట: రాష్ట్రంలో మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలు పైన, నక్కపల్లి మండలం, రాజయ్యపేటలో బల్క్ డ్రగ్ పార్క్ కు వ్యతిరేకంగా మత్స్యకారులు చేస్తున్న ఆందోళన కార్యక్రమానికి మద్దతుగా కేంద్ర కమిటీ బృందం రానున్నట్లు జాతీయ మత్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోసా అప్పలరాజు తెలిపారు. ఈనెల 21 ప్రపంచ మత్స్యకార దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జాతీయ మత్స్యకార సంఘం ఏపీ లీగల్ అడ్వైజర్ గా కల్యాణ్, ఏపీ వర్కింగ్ సెక్రెటరీగా వెంకటేష్ నియమించి నియామక పత్రాలు అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

శివాలయాల్లో పోటెత్తిన భక్తజనం

భారీగా అన్న సమారాధన

విశాలాంధ్ర-నక్కపల్లి : కార్తీక మాసం ఆఖరి సోమవారం కావడంతో మండలంలో పలు గ్రామాల్లో శివాలయాల్లో భక్తులు పోటెత్తారు. ఈ మేరకు తెల్లవారుజాము నుంచే స్వామివారి దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉప్మాక శివాలయములో భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. ఈ అన్న సమారాధనకు ఆర్థికంగా సహకరించిన దాతలకు సేవకులకు నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షుడు కొప్పిశెట్టి బుజ్జి ఆధ్వర్యంలో హెటిరో కంపెనీ ప్రతినిధులను సామాజిక నవర నూకరాజు శర్మ ఘనంగా సత్కరించారు.

పలు అంశాలపై వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-కశింకోట: మండలం లోని, తాళ్ళపాలెం శాఖా గ్రంధాలయంలో 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా సోమవారం పాఠశాల జూనియర్ విద్యార్థులకు "గ్రంథాలయాలు వాటి ప్రాముఖ్యత", సీనియర్లకు" పర్యావరణ పరిరక్షణ.. విద్యార్థుల బాధ్యత". అనే అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల డ్రాయింగ్ టీచర్ యం.వి. కె.హరినాథ్, గాయత్రి స్కూల్ సైన్స్ ఉపాధ్యాయురాలు టి.తేజ, గణిత ఉపాధ్యాయురాలు సి.హెచ్. హరిచందన పాల్గొన్నారు. ఈ పోటీలలో 67 మంది విద్యార్థులు పాల్గొన్నారు. 18న పాఠశాల విద్యార్థులకు వక్తృత్వ (డిబేట్) పోటీలు జూనియర్లకు సెల్ఫోన్ వలన లాభమా ,నష్టమా సీనియర్లకు "మాదకద్రవ్యాలు-యువతపై ప్రభావం" అనే అంశాలపై పోటీలు నిర్వహిస్తామని గ్రంథాలయాధికారి కె.జగన్నాథం తెలిపారు.

తెలుగుదేశం పార్టీ వనభోజన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారోత్సవం

విశాలాంధ్ర-యలమంచిలి రూరల్ : యలమంచిలి నియోజకవర్గంలో కేంద్రంలో శిల్పా లేఔట్లో ఎలమంచిలి నియోజకవర్గ వనభోజనా కార్యక్రమం, మండల, క్లస్టర్, యూనిట్, బూత్, గ్రామ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు, రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లాలం భవాని భాస్కర్, నియోజవర్గ పరిశీలికులు బోండా జగన్నాథం, రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ , రాష్ట్ర కార్యదర్శి మరియు యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, రాష్ట్ర కార్యదర్శి మరియు డిసిఎంఎస్ చైర్మన్, కోటిని బాలాజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు, మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు, ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఉన్న అన్ని కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం నేడు పండుగ వాతావరణంలో జరపడం ఎంతో ఆనందంగా ఉందని, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ కలిసిమెలిసి పనిచేసే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాల్లో గెలిపే ధ్యాయంగా కలిసిమెలిసి పనిచేయాలని, ఎలమంచిలి నియోజక వర్గంలో ఎంతో మంది కార్యకర్తలు ఉన్నారని, వారి స్ఫూర్తితోనే మనందరం ముందుకువెళ్దామని, త్వరలో మరిన్ని నామినేటెడ్‌పోస్టులు రానున్నాయని, ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగే విధంగా కలిసి పనిచేస్తామని, ఎలమంచిలి నియోజక వర్గంలో సమస్యలపై త్వరలో అధినాయకత్వాన్ని కలుస్తామని, మన అధినాయకుడు చంద్రబాబు నాయుడు, మన యువ నేత నారా లోకేష్, అడుగుజాడల్లో నిరంతరం కలిసిమెలిసి పనిచేయాలని, లోకేష్ ప్రవేశపెట్టిన మై టిడిపి యాప్ ను ఉపయోగించాలని తెలిపారు కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీల తులసీరామ్, లాలం భరత్, పెంటకోట విజయ్, గొర్లి శివన్నారాయణ మూర్తి, ఇత్తంశెట్టి సన్యాసినాయుడు, పడుకుని బాధ్యతలు కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్క నాగభూషణం, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు, శ్రీకాళహస్తి డైరెక్టర్ బిలా స్రవంతి, జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు ఆడారి మంజు, జిల్లా ఉపాధ్యక్షుడు కొలుకులూరి విజయరామరాజు, సీనియర్ నాయకులు మెరుగు బాపు నాయుడు, పొన్నమల్ల కొండబాబు, కడియం అనురాధ, ఆడారి జానకి, రాజాన నారాయణమ్మ, కాంద్రకోట చిరంజీవి, రాజాన సూరి నాగేశ్వరరావు, ఎంపీటీసీ నీరుకొండ నరసింగరావు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, క్లస్టర్ ఇంచార్జిలు, తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-మాకవరపాలెం: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. గ్రంథాలయ అధికారి వి. చంద్రకళ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పద్యాల పోటీల్లో పాల్గొనేందుకు అధిక సంఖ్యలో విద్యార్థులు పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాలలకు చెందిన విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

పది పరీక్షా కేంద్రాల పరిశీలన

విశాలాంధ్ర-పాయకరావుపేట : వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న పది పరీక్షలకు సంబంధించి పరీక్ష కేంద్రాలను అనకాపల్లి జిల్లా పరీక్ష నిర్వహణ అధికారి శ్రీధర్ రెడ్డి పరిశీలించారు. పట్టణంలోని శ్రీ చైతన్య, శ్రీ ప్రకాష్, కన్నోస్సా, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, మండలంలోని పాల్తేరు, ఎస్.నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను పరిశీలించారు. పరీక్షా కేంద్రాల్లో పరీక్ష నిర్వహణకు కావలసిన మౌలిక సదుపాయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు కే.ఎన్. గాంధీ, రమేష్ బాబు, హెచ్ఎం ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు ఈనెల 17 నుండి 20వరకు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎవరైనా ప్రవేశం పొందాలంటే నేరుగా కళాశాలకు వచ్చి డిగ్రీలో నేరుగా ప్రవేశం పొందవచ్చునన్నారు. బి.యస్సి కంప్యూటర్ సైన్స్ ఒకటి, బి. యస్సి బోటనీ -31బి. కాం కంప్యూటర్ అప్లికేషన్ -07,బి. ఎ. చరిత్ర -04సీట్లు మిగిలి ఉన్నాయని అయన తెలిపారు.డిగ్రీ చదువుకోవాలనే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

శ్రీచైతన్యలో విద్యార్థులకు నాసా ప్రాజెక్టుల కిట్లు పంపిణీ

విశాలాంధ్ర -పాయకరావుపేట: స్థానిక శ్రీచైతన్య స్కూలులో ప్రతిష్టాత్మక నాసా ప్రాజెక్టు కిట్ల ను మండల విద్యాశాఖాధికారి కే.ఎన్. గాంధీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్ర పరిజ్ఞానంపై అవగాహన పెంచుకొని, భావి భారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు. సృజనాత్మకతనుపయోగించి మంచి ప్రాజక్టులు తయారు చేయాలని, తద్వారా నాసాకు ఎంపిక కావాలని తెలిపారు. ఆర్.ఐ. గోపినాథ్ మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో జరిగే నాసా ప్రాజక్టుల రూపకల్పనలో ప్రతి సంవత్సరం శ్రీచైతన్య విద్యార్థులు ఎంపిక కావడం జరుగుతుందని, ఈ ఏడాది కూడా ఎక్కువ మంది విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచి అమెరికాలో జరిగే నాసా సెమినార్ కు ఎంపిక కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం సురేష్ , ప్రిన్సిపల్ మాణిక్యాలరావు, అకడమిక్ కో-ఆర్డినేటర్ పట్నాయక్, లక్ష్మీకాంతం, వైస్ ప్రిన్సిపల్ రమణ, డీన్ మనీష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొవిరిని అభినందించిన కొండబాబు

విశాలాంధ్ర-అచ్యుతాపురం: తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ కొవిరి బంగారయ్యను, అనకాపల్లి జిల్లా టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి పొన్న మల్ల కొండబాబు అభినందించారు. సోమవారం టిడిపి ఏర్పాటు చేసిన వనభోజన కార్యక్రమంలోపూడిమడక గ్రామానికి చెందిన కొనిరి బంగారయ్యను నియోజకవర్గ క్లస్టర్ ఇంచార్జ్ గా నియమించడంతో పలువురు హర్షం వ్యక్తం చేశారు . కొండబాబు, కొవిరిని టీడీపి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా టిడిపి అధినేత, సీఎం నారా చంద్రబాబునాయుడు యువనేత, మంత్రి లోకేష్, మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, యలమంచిలి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, నియోజవర్గ పరిశీలికులు బోండా జగన్నాథం, రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు. అభినందించిన వారిలో టిడిపి సీనియర్ నాయకులు మేరుగు అప్పలనాయుడు, ధోని కాసుబాబు ఉన్నారు.

ఆక్రమణ కు గురయిన ప్రభుత్వ గెడ్డవాగులో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

విశాలాంధ్ర -నబ్బవరం: ఆక్రమణకు గురైన ప్రభుత్వ గెడ్డవాగులో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు స్థానిక ఆర్ ఐ బి. వీరయ్య తెలిపారు. మండలంలోని గొల్లలపాలెం రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 249 ప్రభుత్వ గెడ్డవాగు పోరంబోకు లో 69 సెంట్లు గెడ్డ వాగు ఉంది. ఈ గెడ్డ వాగులో ఆ గ్రామానికి చెందిన కొంతమంది అక్రమంగా దురాక్రమణ చేసి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టారు. దీంతో రెవెన్యూ అధికారులు సోమవారం మళ్లీ ఆ స్థలానికి వెళ్లి ప్రభుత్వ హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. దీనిపై స్థానిక వీరయ్య స్పందిస్తూ రెవిన్యూ అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు తొలగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు పెడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వి ఆర్ ఓ దేముడు బాబు,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పురుషోత్తపురంలో స్వచ్ భారత్ ...

విశాలాంధ్ర-యలమంచిలి రూరల్: యలమంచిలి మండలం పురుషోత్త పురం గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం ఏక్దిన్ ఏక్ గంట్ ఎక్ సాత్ ఎంపీపీ అనకాపల్లి పార్లమెంటు ఉపాధ్యక్షులు పీ ఎ సి ఎస్ చైర్మన్ కొలుకులూరి విజయరామరాజు ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న పరిసరాలను స్కూలు రోడ్లు డ్రైనేజీలు కాల్ ప్రదేశాల్లో శుభ్రపరిచారు, ఈ కార్యక్రమంలో మండల యూనిట్ ఇన్చార్జ్ రాజాన వెంకు నాయుడు ఎన్టీఆర్ యూత్ కుర్రాళ్లు పాల్గొనడం జరిగింది.

శ్రీ సోమలింగేశ్వర స్వామి ని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి

విశాలాంధ్ర-సబ్బవరం: కార్తీక మాస మహోత్సవంలో భాగంగా 4వ సోమవారం స్వయంభు శ్రీ సోమలింగేశ్వర స్వామి దేవాలయం లో స్వామికి ప్రత్యేక పూజలు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. మాజీ శాసన సభ్యులు, ఏపీ కో-పరేటివ్ ఆగ్రో ఆయిల్ సీడ్స్ పెడరేషన్ చైర్మన్ గండి బాబ్జి టీడీపీ యువనాయకులు గండి వంశీ దీప్ ముఖ్య అతిథిగా పాల్గొని స్వామి వారుని దర్శించి తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.అనంతరం కోలాటలు తిలకించారు ఈ యొక్క కార్యక్రమం లో దేవస్థానం చైర్మన్ దొడ్డి రామ వెంకట సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ దాడి లావణ్య కన్నం నాయుడు,సబ్బవరం టీడీపీ అధ్యక్షులు గండి ముత్యాలు నాయుడు, కోప్రెటివ్ బ్యాంకు చైర్మన్ గండి దేముడు, ఎంపీటీసీ రాపెటి అరుణ రాము, దొడ్డి రామ నాయుడు, శీలపారాశెట్టి సత్యనారాయణ, ఆడారి వెంకట రమణ, దొడ్డి వీరాప్పరావు, అర్చకులు, డి శేఖర్, పూతి నాగేశ్వరావు, పాల్గొన్నారు.

గెడ్డపాలెం లో లక్ష బిల్వార్చన

విశాలాంధ్ర-యస్.రాయవరం: మండలంలో గెడ్డపాలెం గ్రామంలో లక్ష బిల్వార్చన కార్యక్రమం నిర్వహించారు. చంద్రమౌళీశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం నుంచి ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో జరిగిన పూజకు మహిళా భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

మాదకద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలి

రూరల్ సీఐ అశోక్ కుమార్

విశాలాంధ్ర-అనకాపల్లి: మాదకద్రవ్యాల రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రూరల్ సీఐ జి .అశోక్ కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలో మామిడిపాలెం గ్రామం లో బారీ ఎత్తున సైకిల్ ర్యాలీ నిర్వహించి జిల్లా పరిషత్ హై స్కూల్లో డ్రగ్స్ ఫ్రీ ఫ్యూచర్ కోసం ఫెడల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గంజాయి మాదక ద్రవ్యాల వినియోగం వలన యువత, సమాజం పెడ దారిన పడుతున్న నేపధ్యం లో సమాజంలోని అన్ని వర్గాలలో అవగాహన కల్పించే ఉద్దేశం తో విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జెట్టి ఆలోచన ద్వారా విశాఖ పట్నం రేంజ్ పరిధి లో ఉన్న 5 జిల్లాల లో అభ్యుదయ సైకిల్ యాత్ర చేపట్టడం జరిగింది. సదరు యాత్ర 25 మంది పోలీస్ వారితో అనకాపల్లి జిల్లా పాయకరావుపేట లో మొదలై సోమవారం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి లో వచ్చిన సందర్భంగా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు యువత గంజాయి వంటి మాదకద్రవ్యాల బారినపడకుండా వారికి బంగారు భవిష్యత్తును ఇవ్వాలనే లక్ష్యంతో రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి లో మామిడిపాలెం, దర్జీ నగర్ ఆర్వీఎస్ నగర్ తదితర గ్రామాల్లో సైకిల్ తొక్కుతూ డీజే ద్వారా గంజాయి అవగాహన పాటలు, స్లొగన్స్ ద్వారా ప్రచారం చేపట్టామన్నారు. ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించి విద్యార్థులు, ప్రజలు మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా ఉండే విధంగా ప్రమాణం చేయించామన్నారు. మాదకద్రవ్యాలు వాడడం వల్ల యువత తమ జీవితాలతో పాటు ఆరోగ్యాన్ని కూడా నాశనం చేసుకునే ప్రమాదం ఉందన్నారు. కావున విద్యార్థులను వారి తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వారి రోజు వారీ అలవాట్లను, స్థితిగతులను పరిశీలించి చెడు వ్యసనాలకు వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అందుకు పోలీసుల సహకారం నిత్యం ప్రజలకు ఉంటుందని తెలియజేశారు. అనంతరం ఆయా గ్రామాల మీదుగా ప్లే కార్డులు పట్టుకొని నేరుగా విద్యార్థులతో కలిసి సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ అవగాహన కార్యక్రమాలతో పాటు పోలీస్ వారు గంజాయి పంటలను ధ్వంసం చేయడం, రవాణాకు పాల్పడుతున్న వ్యక్తుల్ని అరెస్ట్ చేయడం వారి వాహనాలను జప్తి చేయడం అదేవిధంగా గంజాయి స్మగ్లర్లపై పిడి యాక్ట్, పిట్ ఇండియా వంటివి ప్రయోగించడం తో పాటు గంజాయి స్మగ్లర్ల యొక్క అక్రమ ఆస్తులను జప్తు చేస్తున్నాం. కార్యక్రమంలో రూరల్ ఎస్సైలు జి. రవికుమార్, జె. నాగేశ్వరరావు, గ్రామ పెద్దలు పూడి పరదేశి నాయుడు, చెక్కల శ్రీనివాసరావు, ఇంచార్జ్ హెడ్మాస్టర్ బాబు, టీచర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా టీడీపి వనభోజన కార్యక్రమం

విశాలాంధ్ర-అచ్యుతాపురం : మండల కేంద్రమైన అచ్యుతాపురం శిల్పా లే ఔట్ లో తెలుగుదేశం పార్టీ యలమంచిలి నియోజకవర్గ వనభోజనా కార్యక్రమం మండల, క్లస్టర్, యూనిట్, బూత్, గ్రామ కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ పప్పల చలపతిరావు , రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ , యలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు , మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లాలం భవాని భాస్కర్ , నియోజవర్గ పరిశీలికులుబోండా జగన్నాథం , రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి , యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు, రాష్ట్ర కార్యదర్శి , డిసిఎంఎస్ చైర్మన్ కోటిని బాలాజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత, సీఎం నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు నియోజకవర్గంలో ఉన్న అన్ని కమిటీల ప్రమాణ స్వీకారోత్సవం నేడు పండుగ వాతావరణంలో జరపడం ఎంతో ఆనందంగా ఉందని , తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ కలిసిమెలిసి పనిచేసే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని స్థానాల్లో గెలిపే ధ్యేయంగా పనిచేయాలన్నారు . కూటమి ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీకి నష్టం జరగకుండా అందరం ఐకమత్యంతో కలిసి ముందుకు వెళ్దామన్నారు . యలమంచిలి నియోజకవర్గంలో సమస్యలపై త్వరలో అధినాయకత్వాన్ని కలుస్తామని , యువనేత లోకేష్ ప్రవేశపెట్టిన మై టిడిపి యాప్ ను ఉపయోగించి కార్యకర్తలు ప్రజల వద్దకు వెళ్లాలని కోరారు . ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పీలా తులసీరామ్ , లాలం శ్రీ భరత్, పెంటకోట విజయ్ , కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మామిడి శివ అప్పారావు , సీనియర్ నాయకులు మేరుగు బాపునాయుడు , టిఎన్ టియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నమల్ల కొండబాబు , క్లస్టర్ ఇంచార్జిలు, యూనిట్ ఇన్చార్జులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, భూత్ ఇన్చార్జులు తదితరులు పాల్గొన్నారు .

శ్రీ గౌరీ పరమేశ్వర సహిత ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రంలో ప్రత్యేక పూజలు



విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని ఆరిపాక పంచాయతీ పెద యాతపాలెం గ్రామంలో కార్తీక మాసం నాలుగో సోమవారం పురస్కరించుకొని శ్రీ గౌరీ పరమేశ్వర సహిత ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రంలో ఆలయ ధర్మకర్త, విశాఖ డైరీ డైరెక్టర్ శరగడం శంకర్రావు ఆధ్వర్యంలో స్వామికి ప్రత్యేక పూజలు పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త శరగడం శంకర్రావు ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. సాయంత్రం నందీశ్వరునకు ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. మధ్యాహ్నం 12 గంటల నుండి భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.అలాగే భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అలాగే మండలంలోని పలు శివాలయాల్లో కార్తీక నాలుగో సోమవారం పురస్కరించుకొని స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి,భారీ అన్న సమారాధన కార్యక్రమంలో నిర్వహించారు.

గ్రంథాలయంలో యోగా, డ్రాయింగ్ పోటీలు

విశాలాంధ్ర-పాయకరావుపేట: 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక శాఖ గ్రంథాలయంలో సోమవారం విద్యార్థులకు యోగా, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. అలాగే వాతావరణ కాలుష్యం, రహదారులు, చిహ్నాలు పై అవగాహన పోటీలు నిర్వహించినట్లు ఇంచార్జ్ గ్రంథాలయాధికారి వామాల లక్ష్మణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

విశాలాంధ్ర-మునగపాక: సుందరయ్య విజ్ఞాన కేంద్రం,అనకాపల్లి చిల్డ్రన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి తోటాడ,గవర్ల అనకాపల్లిలో విద్యార్థులకు డ్రాయింగ్,వాలీ బాల్,సెటిల్ తదితర పోటీలను నిర్వహించారు.విద్యార్థులు వివిధ సాంస్కృతిక కళారూపాలను ప్రదర్శించారు.ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వహకులు ఆళ్ళ మహేశ్వరరావు, అనకాపల్లి చిల్డ్రన్స్ క్లబ్ జిల్లా కన్వీనర్ బి.ఉమామహేశ్వరరావు, సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.వి శ్రీనివాసరావు, గనిశెట్టి సత్యనారాయణ,ఆళ్ళ సూరిబాబు, అప్పారావు, లక్ష్మి, వెంకటేశ్వర నాయక్ లు నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నేటి భావి భారత పౌరులను శాస్త్రీయ దృక్పథంలో పయనించేటందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని నేటి ప్రపంచంలో విద్యార్థులు మరింత చైతన్యవంతంగా ఏకాగ్రతతో విద్యను అభ్యసించడంతోపాటు సమాజంలో పరిణామాలను కూడా ఎప్పటికప్పుడు అవగాహన చేసుకోవాలని అన్నారు.గ్రంథాలయ వారోత్సవాలు, అనకాపల్లి చిల్డ్రన్స్ క్లబ్ ద్వారా నిర్వహించే ప్రతి కార్యక్రమంలో బాలబాలికలు పాలుపంచుకొని విజ్ఞానం,వినోదం,శాస్త్రీయ దృక్పథ%శీ% అలవర్చుకోవాలని అన్నారు.ఈ సభానంతరం వెంకటేశ్వర నాయక్ మ్యాజిక్ షో పిల్లలను తల్లిదండ్రులు ఎంతో అలరించింది.అనంతరం వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు,సర్టిఫికెట్లు ప్రధానం చేయడం జరిగింది.

కార్తీకమాసం నాల్గవ సోమవారం వేడుకలలో పాల్గొన్న గండి రవికుమార్.

విశాలాంధ్ర-సబ్బవరం: మండలంలోని మొగలి పురం గ్రామంలో ఈశ్వర ఘాట్ శివాలయం నందు కార్తీక్ మాత్రం నాలుగో సోమవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.పెందుర్తి నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గండి రవికుమార్ తులసి భవాని దంపతులు పాల్గొని ఆ పరమశివునికి ప్రత్యేక పూజలు చేసి ఆ పరమశివుని ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలు పై ఎల్లప్పుడు వుండాలని ప్రజలు అందరూ సుఖ సంతోషాలతో వుండాలిని ఆ పరమశివుని కోరుకున్నారు. స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించి అనంతరం భక్తులు కోసం ఏర్పాటు చేసిన కార్తీకమాస వనభోజన భారీ అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారభించారు. అలాగే సాయంత్రం మొగలిపురం గ్రామం ఈశ్వర ఘాట్ శివాలయంనందు దీపారాధన కార్యక్రమాన్ని గండి రవికుమార్ తులసి భవాని చేతులమీదుగా ప్రారభించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిరపరపు వాసు, సబ్బవరం మండలం వైయస్ఆర్ కాంగ్రెస్ మండల పార్టీ ఉపాధ్యక్షులు యడ్ల నాయుడు, అప్పికొండ సత్యనారాయణ, గండి ముత్యాలనాయుడు, కరక రాము, గురి శ్రీనివాస్, గురుస్వామి జాగరపు గోపి, బైలపూడి బంగారయ్య, బత్తిన వెంకట్, పైల రామునాయుడు ,గండి నాయుడు ,అయ్యప్పస్వాములు, భక్తులు పాల్గొన్నారు.

గౌరీ రైతు సంఘం ఆశ్రమం ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి భక్తులు వారికి ఆశీస్సులు

విశాలాంధ్ర-అనకాపల్లి : సోదర సంక్షేమ సమితి వ్యవస్థాపకులు గౌరీ రైతు సంఘం ఆశ్రమం ఆధ్వర్యంలో 25వ పడి అధిరో హించిన సందర్భంగా కొణతాల పూర్ణచంద్ర రావు ని అనకాపల్లి పట్టణంలో ప్రముఖులు అయిన వర్తక ప్రముఖులు సోదర సంక్షేమ సమితి గౌరవ సభ్యులు గురు స్వామి కొణతాల రామకృష్ణ ఆశ్రమం సభ్యులు గౌరీ రైతు సంఘం ఆశ్రమం స్వాములు, కుటుంబ సభ్యులు అనేక వార్డుల నుంచి విచ్చేసిన అయ్యప్ప స్వామి భక్తులు వారికి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా వారు అందరికీ అల్పాహారం ఏర్పాటు చేసి ఉన్నారు, ఈ సందర్భంగా వారు అనకాపల్లి గౌరీ సేవా సంఘంలో అయ్యప్ప స్వామి భక్తులకు మధ్యాహ్నం భోజన కార్యక్రమానికి 500000 విరాళం ప్రకటించారు, అదేవిధంగా గౌరీ రైతు సంఘం ఆశ్రమానికి లక్ష రూపాయలు విరాళం ప్రకటించారు, అదేవిధంగా దిబ్బవీధి వరహా లక్ష్మీనరసింహస్వామి వారికి 25000 విరాళం ప్రకటించి ఉన్నారు. అంతేకాకుండా పెద్దరామస్వామి దేవాలయం ఆదారి వారి తాడిపెద్ద వారికి కేజీ వెండి బహుకరించారు ఈ కార్యక్రమంలో సోదర సంక్షేమ సమితి అధ్యక్ష కార్యదర్శులు పివి . జగన్మోహన్ కె ఎస్ ఆర్ బాబ్జి గురుస్వామి కొణతాల రామకృష్ణ, శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి గౌరవాధ్యక్షులు దొడ్డి బాబు చైర్మన్ ఆళ్ళ రామచంద్ర రావు నాగేంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ బొడ్డేడ రోషన్‌కుమార్, సీతారామ దేవస్థానం చైర్మన్ దాడి భాస్కరరావు, అనకాపల్లి మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీ కొణతాల జగన్నాథ రమనాయుడు మాజీ సంతోషిమాత దేవ స్థానం చైర్మన్ నల్ల రాజా, చెర్లోపల్లి కాలవ చైర్మన్ బుద్ధ తాతా రావు, మాజీ నూకాంబికా దేవస్థానం చైర్మన్ కొణతాల మురళీకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

విశాలాంధ్ర-సబ్బవరం:విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని గ్రంథాలయం అధికారి వి.శిరీష అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక శాఖ గ్రంథా లయంలో 58వ గ్రంథాలయ వారోత్స వాలలో భాగంగా సోమవారం గ్రంథాల యం అధికారి వి.శిరీష ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయురాలు నాగేశ్వరి పాల్గొని విద్యార్థులకు పలు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు దేహదారుఢ్యం పెంపొందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల విద్యార్థులు,